క్లుప్తంగా

వీరాంజనేయునికి వెండి కిరీటం సమర్పణ



గుడ్లవల్లేరు: స్థానిక శ్రీ వీరాంజనేయ స్వామికి భక్తులు సోమవారం వెండి కిరీటాన్ని సమర్పించారు. చిట్టూరి వెంకట శ్రీ రామకృష్ణారావు, నాంచారమ్మ, కుమారుల ఆర్థిక సాయంతో ఈ రూ.75వేల విలువ గల 550గ్రాముల వెండి కిరీటం చేయించారు. పూజల అనంతరం వృద్ధులకు అన్న సమారాధన చేపట్టారు.

నాటక రంగానికి జీవం

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ గుడి తదితర దేవస్థానాల్లో నాటకాలకు పెద్దపీట వేస్తున్న పాలకవర్గాలు ఆ రంగానికి జీవం పోస్తున్నాయని శ్రీ కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ బెల్లంకొండ ఏడుకొండలు పేర్కొన్నారు. మండలంలోని వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో రాజమహేంద్రవరం శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం వారిచే సోమవారం కూచిపూడి నృత్య ప్రదర్శన, బాల నాగమ్మ నాటకం, శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటకం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నూతన ఆలయ చైర్మన్ ఈడే వెంకటవిష్ణు మోహన్‌రావును మాజీ చైర్మన్ ఏడుకొండలు సన్మానించారు.

అధిక రసాయన ఎరువుల వాడకంతో పర్యావరణ కాలుష్యం



కాజ(మొవ్వ): వ్యవసాయంలో అధిక మొత్తంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకంతో భూమిలోపల, ఉపరితలంపై పర్యావరణం కాలుష్యం ఏర్పడుతుందని ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ డి. సుధారాణి పేర్కొన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాల, సమన్వయకర్త సుధారాణి ఆధ్వర్యంలో మొవ్వ మండలం కాజ గ్రామంలో జీవన ఎరువులు–వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యతపై సోమవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి, గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

జీఎస్టీ అమలుపై అవగాహన

పామర్రు: జీఎస్టీ అమలుపై పామర్రు నోడల్ అధికారి సలాం ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కె.జ్యోతి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ వలన భవిష్యత్ తరానికి మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ ఇన్‌చార్జి స్నేహలత, పరిపాలన అధికారి మారుతి ప్రసాద్, జీఎస్టీ ఛాంపియన్లు స్వాతి, ఉదయ లక్ష్మీ, పవిత్ర, ఎడ్యుకేషన్ అండ్ సంక్షేమ శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్‌లు



కైకలూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేద్యంలో రైతులకు సహకారం అందించడానికి కిసాన్ డ్రోన్ యంత్రాలను 80 శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చెప్పారు. గోపవరంలో వినాయక స్వామి జేఎల్‌జీ గ్రూపునకు సబ్సిడీ డ్రోన్‌ను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, మండల వ్యవసాయ అధికారి దివ్య, కలిదిండి ఏఓ విద్యాసాగర్ పాల్గొన్నారు.

అన్నసమారాధన

ముదినేపల్లి రూరల్: చిగురుకోట ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల్లో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకులు శీలం రామకృష్ణ, బత్తిన కిషోర్, మర్రివాడ సుధాకరరెడ్డి, ధర్మరాజు, రామశాస్త్రీ, పరసా రామకృష్ణ, కృష్ణకిషోర్ పాల్గొన్నారు.

దేవస్థానం అభివృద్ధికి కృషి

పమిడిముక్కల: మంటాడ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. మంటాడ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా అగస్త్య రామమోహనరావు, సభ్యులుగా శివరామకృష్ణ ప్రసాద్, రామలక్ష్మి, పిచ్చేశ్వరరావు, లక్ష్మి, వెంకట్రావమ్మ, సంపూర్ణమ్మ, జి.వెంకటేశ్వరావు, జి.దివ్యభారతి, కె.రమణ, ఎ. వెంకటేశ్వరరావు, అర్చకులు రామానుజయచార్యులు చేత ఈఓ హరిదుర్గానాగేశ్వరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

జ్ఞాన ప్రదాయినీ.. సరస్వతీ దేవి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని పలు ఆలయాల్లోని అమ్మవార్లను సోమవారం సరస్వతీ దేవిగా అలంకరించారు. 'జయతు జయతు సరస్వతీ..' అంటూ అమ్మవార్లకు విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.



గుడివాడ విజయదుర్గ దేవస్థానంలో సరస్వతీ దేవిగా అమ్మవారు



కోతిబొమ్మ సెంటర్‌లో శ్రీసరస్వతీ దేవిగా అమ్మవారు

పామర్రు: మండలంలోని జమీదగ్గుమిల్లిలోని సరస్వతీ దేవి ఆలయంలో అమ్మవారికి సోమవారం చిన్నారులు సామూహికంగా కుంకుమ పూజలను చేశారు. ఈ కార్యక్రమం శీతాల ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. పామర్రులోని అంకమ్మతల్లి, కన్యకాపరమేశ్వరీ, బుచ్చమ్మ ఆశ్రమంలోని పర్వతవర్ధనీ దేవి, సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతి అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాల్లో సామూహిక కుంకుమ పూజలను చేయించారు. స్థానిక విష్ణాలయంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకారం చేసి కలశ స్థాపనతో విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు తెలిపారు.

కోతిబొమ్మ సెంటర్‌లో..

గుడివాడరూరల్: మండలంలోని కోతిబొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారు శ్రీసరస్వతీదేవిగా సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించి భక్తుల దర్శనానికి ఉంచారు. మూలా నక్షత్రం కారణంగా శ్రీ వియద్గు అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించి భక్తుల దర్శనానికి ఉంచారు.



జమీదగ్గుమిల్లిలో సరస్వతీ దేవికి పూజలు

కూచిపూడిలో..

కూచిపూడి(మొవ్వ): కూచిపూడిలో శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు సరస్వతీ దేవిగా సోమవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉభయ దాతలు ఎనిమిది మంది చిన్నారులకు బాలాకుమారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండీ హోమం నిర్వహించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: దేవపూడి విజయదుర్గాంబ ఆలయంలో నిర్వాహకుడు దాసరి భగవాన్‌దాస్ ఆధ్వర్యంలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ముదినేపల్లి స్వామ్ ఐటీఐ కళాశాలలో అమ్మవారిని సరస్వతీదేవీగా అలంకరించి విద్యార్థులు పూజలు చేశారు.

కైకలూరులో..

కైకలూరు: కైకలూరు శ్యామలాంబ, కన్యకాపరమేశ్వరీ, లోకుమూడి దత్తాశ్రమం, ఆటపాక, గోనెపాడు గ్రామాల్లో అమ్మవార్లు సరస్వతీదేవీ అలంకరణలో భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. శ్యామలాంబ దేవస్థాన ఈఓ వీఎన్‌కే.శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో ఈఓ శ్రీనివాసు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

కైకలూరు వైఎస్సార్ కాలనీలో విజయదుర్గ అమ్మవారు చదువుల తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. 120 మంది చిన్నారులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం పలువురి ఆర్థిక సాయంతో చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

సామూహిక సరస్వతీ పూజ



గుడివాడ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సామూహిక సరస్వతీ పూజ

గుడివాడ టౌన్ : దసరా ఉత్సవాల్లో భాగంగా పలు ఆలయాల్లో సామూహిక సరస్వతీ పూజలు సోమవారం నిర్వహించారు. స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆరుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. 289 మంది చిన్నారులు సామూహికంగా సరస్వతీ దేవి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, కార్యదర్శి ఎన్.మురళీకృష్ణ, కోశాధికారి సుబ్బారావు, పాలక మండలి సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషన్, గొర్ల శ్రీను, దుద్దు చిన్నా పాల్గొన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన సామూహిక సరస్వతి దేవి పూజలలో 200 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆలయ ఈఓ కె.వేణు గోపాలరావు, లింగం చిట్టిబాబు పాల్గొన్నారు.

కిటకిటలాడిన సరస్వతీ దేవి ఆలయం



పమిడిముక్కల: మామిళ్లపల్లి సర్వతీదేవి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మూలా నక్షతం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. 150 మంది చిన్నారుల చేత మాతా సుజ్ఞానందగిరి అమ్మవారు అక్షరాభ్యాసం చేయించారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

శ్రీ సరస్వతీదేవిగా కొండలమ్మ

గుడ్లవల్లేరు: దసరా నవరాత్రుల్లో భాగంగా మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి, అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో అమ్మవారు, కొతవరం శ్రీ గంగా పార్వతీ సమేత గౌతమేశ్వరాలయంలో అమ్మవారు సరస్వతీ దేవిగా సోమవారం దర్శనమిచ్చారు. డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో అమ్మవారు శ్రీ విద్యాలక్ష్మీ దేవిగాను భక్తులకు దర్శనమిచ్చారు.

అన్నసమారాధనకు రూ.1.50 లక్షల విరాళం

గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో నిర్వహిస్తున్న అన్న సమారాధనకు భక్తుల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. మోపిదేవి మండలం ఓ.కొత్తపాలెంకు చెందిన పి.వెంకటేశ్వరరావు రూ.80వేలు, రవికుమార్ షర్మిలా దేవి దంపతులు రూ.20,116, శ్రీనివాసరావు రూ.50,021 విరాళాలను అమ్మవారికి సమర్పించారు.



వేమవరంలో శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ

ప్రత్యేక పూజలో డీఎన్నార్ దంపతులు

కైకలూరు: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కైకలూరు శ్యామలాంబ, కన్యకా పరమేశ్వరీ, షిరిడీ సాయిబాబా, గుడివాడ గంగానమ్మ గుడి వద్ద అమ్మవార్ల అవతారాలను వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) దంపతులు సోమవారం దర్శించుకుని పూజలు చేశారు. శ్యామలాంబ దేవస్థానంలో ఈఓ వీఎన్‌కే.శేఖర్ డీఎన్నార్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సింగంశెట్టి రాము, ఉపాధ్యక్షుడు పెంటా అనిల్‌కుమార్, నాయకులు సమయం అంజి, పంజా రామారావు, నాగు, ఏసుకుమార్, మరగాని బద్రి, కరేటి రాంబాబు పాల్గొన్నారు.



శ్యామలాంబ ఆలయంలో డీఎన్నార్ దంపతులకు సత్కారం

అమ్మవారికి ఊంజల్ సేవ



గుడ్లవల్లేరు: దసరా నవరాత్రులను పురస్కరించుకుని మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అమ్మవారికి సోమవారం ఊంజల్ సేవను నిర్వహించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

విజయమే లక్ష్యంగా పనిచేయండి

కైకలూరు: విజయమే లక్ష్యంగా రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రణాళికతో పనిచేయాలని వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఇటీవల కలిదిండి మండల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన నాయకులు కైకలూరు పార్టీ కార్యాలయంలో సోమవారం డీఎన్నార్‌ను కలిశారు. వీరిలో యువజన అధ్యక్షుడు దుగ్గిరాల రమేష్, మహిళా అధ్యక్షురాలు ఇమ్మానేని రమాదేవి, బీసీ సెల్ అధ్యక్షుడు గూడవల్లి రాజశేఖర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్, విద్యార్థి అధ్యక్షుడు లోకేష్, పంచాయతీరాజ్ అధ్యక్షుడు నాగబాల బాలాజీ, వాణిజ్య విభాగ అధ్యక్షుడు నరసయ్య, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మణరావు, సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు బ్రహ్మం, ప్రచార విభాగ అధ్యక్షుడు సోమేశ్వరరావు, బూత్ కమిటీ అధ్యక్షుడు నరసింహారావు ఉన్నారు. కలిదిండి మండల ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జిల్లా మేధావుల విభాగ అధ్యక్షుడు దుగ్గిరాల నాగు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమని రమేష్, వివిధ విభాగాల అధ్యక్షులు సత్యనారాయణ, బేబీ, రవికుమార్, నవీన్, అన్నవరం పాల్గొన్నారు.



కలిదిండి మండల నాయకులతో డీఎన్నార్, ఎంపీపీ

కొతవరంలో 'స్వస్థ్ నారి.. సశక్త్ పరివార్'

గుడ్లవల్లేరు: మండలంలోని కొతవరం పంచాయతీలో స్వస్థ్ నారి.. సశక్త్ పరివార్ కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాగునీటి డీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి శ్రీ బి.వెంకట రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అంగలూరులో గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్ చేతుల మీదుగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం

కలిదిండి(కైకలూరు): నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. కలిదిండి, పేట కలిదిండి గ్రామాల్లో రహదారులను సోమవారం ప్రారంభించారు. వరహాపట్నం, కోట కలిదిండి, తాడినాడ గ్రామాల్లో దసరా మహోత్సవాల్లో భాగంగా సరస్వతీదేవీ అవతారంలో అమ్మవార్లకు పూజలు చేశారు.

సమస్యల పరిష్కార వేదికకు మూడు దరఖాస్తులు



గుడివాడ టౌన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి మూడు దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

మండవల్లి: మండలంలోని లింగాలలో బీజేపీ అధ్యక్షుడు బోయిడి సురేష్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 20 మంది సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమాన్ని చాపరాల దుర్గాప్రసాద్ ప్రారంభించారు.

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ



తోట్లవల్లూరులో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వీరంకిలాకులో డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు



పెదపూడిలో డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు

పామర్రు(తోట్లవల్లూరు): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు తోట్లవల్లూరులోని పార్టీ నాయకుడు కిలారం శ్రీనివాసరావు ఇంటి వద్ద డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్‌ను సోమవారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురైతున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తల కోసం ఈ డిజిటల్ బుక్‌ను జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో కూటమి నేతలు, అధికారులు వైఎస్సార్ సీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే వారి పేర్లను ఈ బుక్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే బుక్‌లో పేర్లు నమోదు అయిన వారిపై తగు విధమైన చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కళ్లం శివారెడ్డి, మెలంపల్లి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మోర్ల రామచంద్రరావు, తోట్లవల్లూరు అధ్యక్షులు చింత శ్రీనివాసరాజు, ఉప సర్పంచ్ మర్రెడ్డి శేషురెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గవాస్కరరాజు, పాములలంక, కొమ్ముమూరు సర్పంచ్‌లు శీలం రమేష్, బొమ్మారెడ్డి వెంకటరెడ్డి, నాయకులు రూవేర్, హరి ప్రసాద్, ఎలీషా, గంగాదరరావు, రామకృష్ణ, సందీప్, నాని, శశి ,డొక్కు నాగేంద్రబాబు, లోయ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ

పమిడిముక్కల: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు వీరంకిలాకులో సోమవారం డిజిటల్ బుక్ వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చిన తరువాత డిజిటల్ బుక్‌లో ఉన్నవారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు మహేష్, సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, వలంటరీ విభాగం జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, పార్టీ ఉపాధ్యక్షుడు చంద్రపాల్, బొల్లా సాంబశివరావు, ప్రధాన కార్యదర్శులు బుజ్జి, ఇదయతుల్లా, నియోజకవర్గ రైతు, మైనార్టీ విభాగం అధ్యక్షులు మర్రి బాబూరావు, అబ్దుల్ అజీజ్, నాయకులు శివ రామకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి గురౌతున్న నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండేందుకు వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ రూపొందించారని పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు పేర్కొన్నారు. మండలంలోని పెదపూడిలో పామర్రు మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తాతా రాంబాబు, కొడాలి మురళీ, లంకపల్లి సుబ్రమణ్యం, కాటూరి శ్రీ కాంత్, రామమూర్తి, రంగబాబు, గొరుముచ్చు రాజేష్, కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

గుడివాడ టౌన్ : సీఎం చంద్రబాబు అన్యాయపు పాలనలో ఇబ్బందులకు గురవుతున్న ప్రతి కార్యకర్తకు డిజిటల్ బుక్ అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ నాయకుడు దుక్కిపాటి శశిభూషన్ అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో వైఎస్సార్ సీపీ అభిమానులకు, సోషల్ మీడియా కార్యకర్తలకు, పార్టీకి అండగా ఉంటున్న నాయకులపై వేధింపులు అధికమయ్యాయన్నారు. వీరి ధైర్యం చెప్పేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ప్రారంభించారన్నారు. అందులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎవరైనా, ఏవిధమైనా అక్రమ వేధింపులు, దాడులు, అరెస్ట్‌లకు లోనయితే వారు తమ సమస్యను ఈ డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవచ్చునన్నారు. అందుకు గాను పార్టీ అధ్యక్షులు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, మట్టా జాన్ విక్టర్, కె. ఆంజనేయ ప్రసాద్, అప్పారావు, నాగరాజు, రమణకుమార్, సతీష్‌చంద్ర, టి. యెషయ్య, సుందర్రావు, శేఖర్, పురుషోత్తం, సీహెచ్ బాబి, మహిళా కార్యకర్తలు సునీత, సురేఖ, మూడెడ్ల ఉమ, హారిక, రమీజా పాల్గొన్నారు.



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వరద నీటిలో ఉద్యాన పంటలు



ఐనపూరు వద్ద నీటమునిగిన కంద పంట



లంకపల్లి వద్ద క్యాబేజీ సాగులో చేరిన వరద నీరు

కృష్ణానదిలో పెరుగుతున్న వరద ఉధృతి

పమిడిముక్కల: కృష్ణానదిలో వరద ఉధృతి పెరుగుతుండటంతో నదీతీర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నదిలో సాగుచేస్తున్న ఉద్యాన పంటలు నీట మునిగాయి. కరకట్ట వెంబడి ఉన్న ఐనపూరు, లంకపల్లి గ్రామాల పరిధిలో నదిలో నీటిమట్టం పెరగడంతో అరటి, కంద, పసుపు, చెరకు, క్యాబేజీ, చిలకడ దుంప, వరి, మినుము పంటలు నీట మునిగాయి. లంకపల్లి లంకలోని 250 ఎకరాల్లో మినుము పంట నీటమునిగింది. నదిలోకి ప్రజలు, పశువులు వెళ్లకుండా అధికారులు రేవులు మూసివేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. పశుసంవర్ధకశాఖ గుడ్లవల్లేరు డీడీ శ్రీనివాసరావు లంకపల్లి రేవులోకి వెళ్లి సోమవారం పరిశీలించారు. నదిలోపల పశువులు, జీవాలు ఉంటే బయటకు తీసుకురావాలని, అప్రమత్తంగా ఉండాలని పశువైద్యులు, సిబ్బందికి సూచించారు. ఉద్యాన పంటలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేశామని, పంటల వరద నీటిలో మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయ తొలి మేనేజర్‌కు సత్కారం

గుడ్లవల్లేరు: వేమవరం కొండలమ్మ అమ్మవారి ఆలయ తొలి మేనేజర్ జక్కా ధర్మారాయుడును ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు సోమవారం సత్కరించారు. దేవదాయ శాఖ 2005లో ఆలయాన్ని తమ పరిధిలోకి తీసుకున్నాక ధర్మారాయుడు ఆలయ అభివృద్ధికి చేశారని వక్తలు కొనియాడారు.



ధర్మారాయుడును సత్కరించిన ఆలయ ఈఓ, చైర్మన్

పౌష్టికారం తీసుకోవాలి

మొవ్వ: గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలకు పౌష్టికాహారం అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాగుతుందని ఎంపీపీ కొండేటి ఇందిర సూచించారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టులో సోమవారం రాష్ట్రీయ పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుహాసిని, సీడీపీఓ ప్రసన్న విశ్వనాథ, ఎంఈఓ–2 కే శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.